"అతను నన్ను ప్రేమించాడు"

(శివ పేజీ తరువాయి)

అయోమయ పరిస్థితిలో యేదో చెప్పబోతూవుంటే, "వెళ్ళిపోండి యిక్కడ్నుంచి.... నామందర్నింటినీ వెళ్ళిపొండి.... యిక యెప్పుడూ యిటురాకండి" "తిరిగి కోపంగా, యేడుస్తూ అంది గౌరి. లీలా, సురేంద్రా అయోమయంగా ఆమెవైపు చూశారు "వెళ్ళండి" తిరిగి అరిచింది గౌరి.

లీల లేచినిల్చుంది. సురేంద్ర ఆమెని తీసుకుని బయటికి నడిచాడు బయటికి వచ్చినతర్వాత లీల, "చాలా విచారం. అసలు వం[illegible]మేమంటే...." అని చెప్పబోతూవుంటే, సురేంద్రమధ్యలోనే అందుకుని "నాకు తెలుసు కాని మా యిద్దరిమధ్యా సంబంధం కేవలం స్నేహం[illegible] గౌరిని నేను చిన్నప్పట్నుం[illegible] యెరుగుదును," అన్నాడు. "నాకు చాలా బాధగావుంది లీల దుఃఖపూరితమయిన స్వరంతో అంది "పంపకపోవలసిందే" అన్నాడు సురేంద్ర ఇద్దరూ మాట్లాడుతూ బస్టాప్ దగ్గరికి వచ్చారు. లీల వెళ్ళవలసిన బస్ వచ్చింది ఆమెను బస్ యెక్కించి తిరిగి వెళ్లాడు సురేంద్ర

గౌరి అక్కడే అలాగే కూర్చుని యేడుస్తూవుంది. సురేంద్రనిచూచినప్పుడల్లా గౌరి మాట్లాడకుండా కూర్చుంది సురేంద్ర చిన్నగా నవ్వుకుని కుర్చీలో కూర్చున్నాడు. అట్లా కొద్ది నిముషాలు కూర్చున్నాక అతను "గౌరీ రే! లేచి ముఖం కడుక్కో" అన్నాడు అనునయంగా "నీవు వెళ్ళిపోయిన క్షణంనుంచీ యిరుగుపొరుగువారు కూడా మాటలు మొదలుపెట్టారు." అంది గౌరి. "నవ్వులేచి ముఖంకడుక్కుని టీ తీసేయివ్వు, టీ తాగి వెళ్ళిపోతాను" అన్నాడు మొండిగా సురేంద్ర. "అయితే నేను అర్జెంటుపని పాలశాలవటం నీకు యిష్టమా"? అడిగింది గౌరి. "అవసరంగా భయపడటం అతడు మంచిరికారు సమాధానంగా అన్నాడు సురేంద్ర. "నీవుమొగవాడివి నేను స్త్రీని, నాకు భయంవేస్తుంది నేను ప్రవేశాల్ని యింతవరకు యెట్లా ఎదుర్కొంటున్నానో. యెరుపువంటి మాటలు విన్నానో నీకేంతెలుసు? ఇక నాలో అశక్తి లేదు, నేను యిక్కడ్నించిగూడా వెళ్ళిపోతాను." ఎక్కడయినా దూరప్రాంత ప్రాంతాలకెళ్లిపోతాను" అంది బాధగా గౌరి

"పటమిని అంగీకరించటం చాలా పెద్ద అపరాధ ఆ తర్వాత నీవు నీనుంచే పారిపోవటం మొదలుపెట్టావు. అది నాకు భయంకరమైన అవస్థ గౌరి! అన్నాడు సురేంద్ర "అయితే నన్నేం చెయ్యమంటావ్? అనే రోదించ[illegible]ంది నాకేమీ తోయటంలేదు. నేనేం చెయ్యగలను."

సురేంద్రలేచి,ఆమెచెయ్యి పట్టుకుని లేపబోయి బాత్‌రూంలోకి తీసుకెళ్ళాడు. ఆమె వాష్‌బేసిన్ ముందు నుంచుని, "మొండిపిల్లలా చేతులు గిలబెకుంటూ, "నన్ను వదిలెయ్. నాయిష్టం వచ్చినప్పుడు కడుక్కుంటాను" అంది "ఊ! త్వరగా కడుక్కో చిన్నపిల్లలా చేయకు." సురేంద్ర స్వరం కొంచెం కటువుగా ధ్వనించింది. ఆమె కనురెప్పలు యెత్తి అతనివైపు చూసి మాట్లాడకుండా ముఖం కడుక్కోసాగింది. ఆమె ముఖం కడుక్కోవటం ముగించిన తర్వాత సురేంద్ర, "యికవెళ్ళి వస్తాను గౌరి ...." అన్నాడు.

"ఇంతకుముందేగా నీవు టీతాగాలని అడిగింది, "అంది గౌరి "అక్కర్లేదు" అన్నాడు సురేంద్ర." ఎందుకక్కర్లేదు త్రాగి తీరాల్సిందే. తమాషా అనుకున్నావేమిటి? కూర్చో నేనుచేసుకు తీసుకొస్తాను."అని తర్వాత మళ్ళీ కొంచెం ఆలోచించి, "నీవు బయటినుంచే జారుకుంటావ్ .రా వచ్చి వంటింట్లో కూర్చో."అంది గౌరి సురేంద్రఆమెతో పాటు వంటయింట్లోకి వెళ్ళి కూర్చున్నాడు. ఆమె స్టవ్ వెలిగించలేకపోయింది. అతను పినతో దాన్ని శుభ్రంచేసి వెలిగించాడు. "టీతోపాటు తినేందుకు యేమీలేదు, యేలాగోయి బాబ్జి త్రాగనెయ్. సాయంత్రం బజారుకెళ్ళి సెనగ పిండి అదీ తీసుకొద్దాం. టీతోపాటు పెసరేడి పకోడీ తింటే చాలా బాగుంటుంది అట్లాగే తక్కిన వరుకలుగూడా తీసుకొద్దాం. నీవు చెప్పిన మాట బాగుంది. యిప్పటినుంచీ యింటో నే వంటమొదలు పెట్టాను." అంటూ లేచి గౌరి దగ్గర కోసం వెతకసాగింది డబ్బా తీసుకుని వచ్చి తిరిగి, "రేపట్నుంచి పాలుగూడా తీసుకుంటాను పాలబూత్ దగ్గర్లోనేవుంది. ప్రొద్దున్నే వెళ్ళి తీసుకొస్తాను" అంది "అయితే నీవు పూర్తి కార్యక్రమం యేర్పాటు చేసుకో" అన్నాడు సురేంద్ర "సరే యిక్కడికి వచ్చేసేయ్ అన్నిచక్కబడితాయ్ అసలు పేరు చాలా సోమరినయిపోయాను. వొంటరిదాన్ని అందుకని ప్రతిపనీ రేపటికి వాయిదా చేస్తుంటాను. ఆ రేపు యెప్పటికీరాదు బలవంతంగా ఆపనిజాతో యెవరయినా చేయిస్తే తప్ప అది జరగదు." అంది గౌరి నవ్వుతూ "ఇంతకుముందేగా నీవునన్ను యింట్లోంచి వెళ్ళగొట్టబోయావ్?" అన్నాడు చిరునవ్వుతూ సురేంద్ర "అప్పుడప్పుడు నాకు మనుష్యులమీద చెప్పలేనంత కోపంవస్తుంది కాని నువ్వు మాటలకేం బాధపడకు."

సురేంద్ర నవ్వుతూ వుండిపోయాడు. ఆరోజు రాత్రి సురేంద్ర అక్కడ చాలా రాత్రివరకుకూర్చుండిపోయాడు అతను లేవబోతూవుంటే ఆపి, తనకి యింట్లో అత్యవసరంగా కొనవలసిన వస్తువుల జాబితా గురించి యెత్తి అనంగతి మాట్లాడుతూ అతన్ని ఆపివేసింది

* * *

సురేంద్ర బెనారస్ యూనివర్సిటీకి లెక్చరర్ పదవికోసం అప్లికేషన్ పెట్టుకున్నాడు. అతనికి యింటర్వ్యూకి పిలుపు వచ్చింది. వెకేట్ గూడా అయినాడు ఒక వారంలోపల అతను బెనారస్ వెళ్ళిపోవాలి. ఆ శుభవార్త గౌరికి వినిపించుదామని సురేంద్ర వెళ్ళినప్పుడు ఆమె మంచంమీద బోర్లాపడుకుని, తాము కొనబోతున్న వస్తువుల పట్టీ తయారు చేస్తోంది.

"లిస్ట్ తయారయిందా?" అడిగాడు సురేంద్ర "ఆ....నీవు గూడా చిరు పేరైనా మిగిలిపోతే చెప్పు "అంటూ గౌరి లిస్ట్ చదివి వినిపించసాగింది "సర్గిగానే వుంది. కాని నీవు వస్తువులు కొనటం తొందరగా జరిగాలి" అన్నాడు సురేంద్ర "ఎందుకు?" అంటూ గౌరి పరీక్షగా సురేంద్ర ముఖంలోకి చూస్తూ "ఏంజరిగింది?" అంది.

"శనివారంరోజల్లా నేను బెనారస్ చేరాలి"

"ఎందుకు?" అడిగింది గౌరి "యూనివర్సిటీలో నాకు వుద్యోగం దొరికింది" చెప్పాడు సురేంద్ర.

గౌరి వొక్కసారే దిగాలుపడిపోయింది. రాసిన లిస్ట్ పైపంపీస్‌కిందపెట్టేసింది. తర్వాత మాట్లాడకుండా యింటికప్పువైపు చూస్తూ కూర్చుంది. "మాట్లాడవేం గౌరి?" అన్నాడు సురేంద్ర. "ఏం మాటాడనూ?" అంది గౌరి. కంగ్రాజ్యులేషన్స్ చెప్పవూ? చిరునవ్వు నవ్వుతూ అడిగాడు సురేంద్ర "ఓహ్ సారి— కంగ్రాజ్యులేషన్స్" అంది గౌరి.

"ఇవాళ వెళ్దాం అన్నావుగా."

నేను యిట్లా అలిసిపోతానని నాకేం తెలుసు? ఆమె కంఠంలో కతినత,కుపక్త్వం ప్రవేశించినయ్. సురేంద్ర ఆమెని జలవంతపెట్టడం పుచితం కాదనుకొని వూరుకున్నాడు. ఆ సాయంత్రం ఆమె అతన్ని టీ త్రాగమని గూడా అడుగులేదు. అతను యేదన్నా సంతోషంగా జవాబుచెప్పి, తిరిగి శూన్య దృక్కుతో యింటికప్పువైపు చూడసాగింది. విసుగెత్తి వెళ్ళిపోయాడు.

ఢిల్లీనుంచి వెళ్ళిపోయేముందు గౌరిని కలిసేందుకు ఆమె ఆఫీసుకు వెళ్ళాడు సురేంద్ర. ఆ సమయంలో ఆమె తన స్టెనోను బాగా కోప్పడుతూవుంది. అతను తలవొంచుకొని నిల్చొనిఉన్నాడు స్టెనో కాగితం తీసుకుని బయటికివెళ్ళిపోయిన తర్వాత "నేనివాళ రాత్రి రైలుకు వెళ్ళిపోతున్నాను." అన్నాడు సురేంద్ర "మంచిది" అంది గౌరి. సురేంద్ర ఆమెనుంచి అంత పంతిష్టమయిన జవాబు వస్తుందని ఆశించలేదు. అతను యేమనుకున్నాడూ అంటే, ఆమె తనని ట్రయిన్ టైమ్, ప్లాట్‌ఫారం నంబర్ అన్నీ అడిగి తానూ స్టేషన్‌కి వస్తానని పట్టుపడ్తుందేమో గౌరి అని.

నా గదిలో కొన్ని పెయింటింగ్స్ వున్నాయి. అవి నీ యింటికి చేర్చేదా?" అడిగాడు సురేంద్ర "అక్కర్లేదు. నేనేం చేసుకుంటాన్నాను నాకిని?" ఆమె వుపేక్షా భావంతో అంది. "గదిలో అలంకరించు" "నాకటువంటి వాటిలో అభిరుచిలేదు." గౌరి స్వరం దృఢంగా పల్కింది.

సురేంద్ర లేచి వెళ్ళిపోతూ, ఆఖరుసారిగా గౌరిని బాగా పరీక్షగా చూశాడు. ఇన్ని దివాలుగా అతను గమనించని ఒక వంగతి ఆకస్మాత్‌గా అతని దృష్టి పథంలో పడింది. ఆమెతిరిగి తన వెంట్రుకల్ని పెంచుకుంటూవుంది.

సురేంద్ర బెనారస్ వెళ్ళి గౌరికి ఒక వుత్తరం వ్రాశాడు. ఆమె దానికి జవాబు వ్రాయలేదు కొన్నిరోజులాగి అతను తిరిగి యింకొక వుత్తరం వ్రాశాడు దానికీ ఆమెజవాబు వ్రాయటం మానేశాడు.

* * *

అయితే ఆరోజు ఐదు సంవత్సరాల తర్వాత అనుకోనివిధంగా సానిటోరియంలో అతనికి గౌరి కలిసింది ఆమె జబ్బుగా వున్నసంగతి అతనికి చాలా దుఃఖాన్ని కలుగకలేదింది. అతని స్నేహితుడు గౌరిగురించీ, ఆ చిత్రకారుడ్ని గురించి చెప్పిన సంగతులు అతన్ని ఆశ్చర్యంలో ముంచివేసినయ్ గౌరి తనను కాను ఆస్థితిలోకి తెచ్చుకో గల్గుతుందనిఅతను. విశ్వసించలేకపోయినాడు గౌరి అంతులేని అభిమానవతి. గంభీరురాలు. మితభాషిణి ప్రతిమిలాడటం, లొంగిపోవటంలాంటి గుణాలు ఆమె దగ్గర వుండేవి కావు.

సురేంద్ర లేచి వెళ్ళిపోతూ, ఆఖరుసారిగా గౌరిని బాగా పరీక్షగా చూశాడు. ఇన్ని దివాలుగా అతను గమనించని ఒక వంగతి ఆకస్మాత్‌గా అతని దృష్టి పథంలో పడింది. ఆమెతిరిగి తన వెంట్రుకల్ని పెంచుకుంటూవుంది.

సురేంద్ర బెనారస్ వెళ్ళి గౌరికి ఒక వుత్తరం వ్రాశాడు. ఆమె దానికి జవాబు వ్రాయలేదు కొన్నిరోజులాగి అతను తిరిగి యింకొక వుత్తరం వ్రాశాడు దానికీ ఆమెజవాబు వ్రాయటం మానేశాడు.

* * *

అయితే ఆరోజు ఐదు సంవత్సరాల తర్వాత అనుకోనివిధంగా సానిటోరియంలో అతనికి గౌరి కలిసింది ఆమె జబ్బుగా వున్నసంగతి అతనికి చాలా దుఃఖాన్ని కలుగకలేదింది. అతని స్నేహితుడు గౌరిగురించీ, ఆ చిత్రకారుడ్ని గురించి చెప్పిన సంగతులు అతన్ని ఆశ్చర్యంలో ముంచివేసినయ్ గౌరి తనను కాను ఆస్థితిలోకి తెచ్చుకో గల్గుతుందనిఅతను. విశ్వసించలేకపోయినాడు గౌరి అంతులేని అభిమానవతి. గంభీరురాలు. మితభాషిణి ప్రతిమిలాడటం, లొంగిపోవటంలాంటి గుణాలు ఆమె దగ్గర వుండేవి కావు.

అడ్డం తిరిగిన కథ

ప్రభావితం చేసినవాడే అన్పించింది.

ఈ పాపకు అక్కయ్యలు ఎవ్వరూ లేరు కదా!

కాలేజి విద్యార్థులు అమ్మాయి అద్దష్టిని ఆకర్షించడానికిఅనుసరించుతున్న పరిక్రొత్త విధానం చిన్న పిల్లలను చేరదియ్యడం అన్నవంగతి తెలుసు. అందుకే చివుక్కున కలిగింది ఆ అనుమానం.

"మీ అక్కయ్య పేరేమిటి పాపా?" లాలనగా అడిగాను. ఈ ప్రశ్న ఎవ్వరూ విన లేదుగదా అన్న భయంకూడా వేసింది.

"అక్క పేరు లలిని-నా పేరు నలిని-నాన్న పేరు...." పరవాలేదు'నీకెందుకు?' అని ముఖంమీద కొడుతుందనుకున్నాను

"అక్కడున్నది అక్క యిప్పుడు-?" పాప బాగుంటుంది. కనుక లలినికూడా బాగుంటుందనిపించింది.

"విశాఖపట్టణం వెళ్ళిందిగా-!ఇవ్వాళ వస్తుంది"ఎప్పుడువస్తుందా అనిపించింది.

"పాపా-అక్క - సారు ఎప్పుడైనా నూట్లాడుకుంటారా?" కుతూహలంతో అడిగాను

"ఉహూ-! ఎప్పుడూ చూసుకుంటూ ఉంటారు. అక్కేమో మేడమీద గది లేదూ. ఆ గది కిటికీలోంచే-మరే అద్దం చూసుకుంటూ పాటలు పాడుకుంటూ వుంటుంది మరే నేను దగ్గర కెడితే తిడుతుంది."

పాపలో ఎంత పరిశీలనవున్నదో-! చెప్పిన తీరేచాలు తెలుసుకునేటందుకు.

ఇక తెలుసుకోవాలనిపించలేదు. రెడ్డి ఏం చేసేవాడో ఊహించుకో గలిగాను-

"సారు ఈ యిట్లు ఎప్పుడు ఖాళీ చేశారు-?"

"మరే-! అప్పుడెప్పుడో-! చాలా రోజుల్లైంది-"

అరవై యొక్కటి - ఆగస్టు ఒకటిన ఆ యింట్లో చేరినట్లు గుర్తుగా గోడమీద ఛాక్పీసుతో ఒకచోట వ్రాశాడు. అంటే దాదాపు మూడున్నర సంవత్సరాలు జీవితం ఈ గదిలో గడిపాడన్నమాట తెలుసుకోవాల్సిన కథే వున్నది.

* * *

వర్తమాన జీవితంలో "కొన్ని క్షణాలు నిలిచిపోయాయి - కాలం మరణించింది-అన్న స్పృహ అయినా లేకుండాచేసే పరిస్థితి చాపురించడం ఆ సంఘటన భవిష్యత్తులో మరచిపోలేనంతగా యిమిడిపోవడమే అనుభవం అంటే అటువంటి అనుభవమే కలిగింది ఆరాత్రి

అప్పుడే లైటు ఆర్పి పడుకున్నాను అంతా చీకటి. ఇంకా నిద్రరాలేదు.

"రెడ్డికుల తిలకా - ! నేను లేకపోయినా నిద్ర పడుతున్నదా?" స్త్రీ కంఠం. తలుపుతోసుకుని గలగలమంటూ వచ్చింది. కొన్ని క్షణాలు కాలంకరడు కట్టిపోయి. అమాహ్యమైన సంఘటన ఆనందర్యంగాజరిగింది. కనుకనే భయం-ఆశ్చర్యం-ఇదమిత్థమని తేల్చుకోలేని పరిస్థితి. క్రమంగా గ్రహించాను- వచ్చినది ఒకయువతి అని.

లేచి లైటు వెయ్యబోయాను.

"లైటువెయ్యకు-నువ్వుపడుకుంటేచాలు బాగుంటుంది. నేను తలుపువేస్తాను."

అంతా అయోమయంగా వుంది. పూర్వ పరిచయంలేని వ్యక్తితో-ముఖ్యంగా ఒకస్త్రీతో-వంటరిగా నా గదిలో-చాలా అసహజమైన మాటలు వింటూ అంత అనుభూతిని ఎట్లా భరించగలను?

గాజులగోల-జలజలజలపాకంమోతలా గొంతుకలా-!నిజమా-? అమెను చూడాలనిపించింది.

"లైటువెయ్యి-"

"అరే-! నీగొంతు మారిందేమిటి-? భారంచేసిందా-లేక నాకోసం యింత కాలంనుంచి కలవరించికలవరించి గొంతు పోయిందా-! అవునులే నాచేతి మాత్ర వెయ్యనిదే ఎలా-? నీవంట్లో——"

నిజంగా నేనే రెడ్డి అయితే-! నాకు మాత్రం విస్మయంగావుంది.

"—ఒద్దురెడ్డి-! నీకోసం యింట్లో చీకట్లో వెతుక్కుంటే ఎంత బాగుంటుందనుకున్నావు-?"

ఆరెడ్డి ఎవరో!—రెడ్డి——పార్——పాప——లలిని ——అయితేవచ్చింది లలిని అన్నమాట. ఇక చీకటిలో ఉండలేకపోయాను. అమె మాటలవలన గ్రహించాను వారిద్దరికి ఎంత మధుర బాంధవ్యం ఉన్నదో-!

బయట జల్లు జానగా మారింది.

చలి భరించలేక కిటికీతలుపులు మూశాను.

"వాన వస్తున్నది....." ఆమెకు వినబడేట్లుగాను-స్వరం గుర్తించకుండా అన్నాను.

"పర్వాలేదు రెడ్డిపంళబూషణా-! మాత్రలు వేశానులే-తెల్లవారే వరకు లేవరు-హాయిగా పడుకుంటారు-"

మాత్రలు....నిద్ర....లేవడం సమస్య యించుకోవడానికి ఎక్కువపడుహా అక్కర లేకపోయింది. రెడ్డిని కలుసుకునేటందుకు అమ్మకు-వాన్నమస్లి పింగ్ పిల్యులిచ్చేదా ఎంత నీచమైనది అలిని.! నాకు తెలిసి సంతలో వ్యక్తులు మంచివాళ్ళు-ప్రేమ నీచమైనది. సాధించలేకపోతే నీచానికి దోహదపడుతుంది. రూపర్టు-బ్రూక్ చెప్పినట్లు "ఎఫేమ్-బిటి-అ అస్క్‌డ్ దిమెన్ టుబై" ఏమీ జాతకాకపోతే అదర్శం పేరుతో ఆత్మత్యాగం. ప్రేమ యందు అపేక్షారహితమైనఆత్మత్యాగం కాదు అది ఎక్కడో గ్రంథాల్లో లేక సినిమాల్లో యీరోయిన్లో సినిమాటిక్‌అప్ ఎక్కువ. అలిని అంత నీచానికి ఎందుకు పాల్పడింది? లైటువెలుగకమానదు-నీ వెవరో తెలిస్తే ఎంత తాపమౌతుంది-?

లేచి లైటు వేశాను. చీకటిపోయింది. నన్ను వేరుగా గుర్తించింది. నన్నగా కెవ్వున అరచింది. భయంతో వణికిపోయింది. ఎంతలో ఎంతమార్పు.

ఒక్కసారిగా నిస్సహాయతకు దిగజారిన వ్యక్తుల పరిస్థితి దైన్యంగా వుంటుంది. అందులో లలిని స్థితి అధమాధమం. నాకు ఆమె అంటే అవ్యాజమైన జాలి కలిగింది.

"కూర్చోండి-!" కుర్చీ చూపుతూ అన్నాను. మాట చిన్నించుకోకనే వెళ్ళడానికి ప్రయత్నించింది.

"భయపడకండి. నావలన ఎటువంటి హానీ జరుగదు." మీరు అలా వెళ్ళిపోయినా భయం మీనుంచి పోదు, వదిలేసేమనాలో తెలియదు. ఆమెకు నన్ను అయించింది.

"తెలియదమ్మా!" అతను నాకు తెలియదన్న అభిప్రాయంతో అన్నాను.

"ఇంత తెలిపిన తరువాత ఎవరో తెలియదంటావేమిటి? రెడ్డి ఎప్పుడు ఈ యిల్లు వదలి వెళ్ళాడు?" నీవెప్పుడు వచ్చావు?.

"తెలియదు- తెలుసుకుంటాము నేను వచ్చి నెల రోజులు అవుతున్నది-"

"తెలుసుకోవడం అనవసరం. తెలియడంలా దగా కోరు అని" అన్నది. కఠినంగా. అంత అందమైన ముఖంలో మార్పు తేలికగా అగుపించింది.

"అతే దగా పడ్డావా-?" సహజంగా అన్నాను.

"ఇంత వరకు జరుగలేదు. అవావాడెలా దగా చేస్తాడు? చాలా కటు మిశ్రమంగా అన్నది. ఎంత దారుణమైన మనస్తత్వమో అర్థమైంది.

"అయితే సరి. మరచి పోవచ్చునుగా.!"

నవ్వింది- తిరిగి నవ్వింది. మళ్ళీ నవ్వింది, అలుగుగా వస్తున్న నవ్వు నాకు భయం తెచ్చింది. ఆవెర్రి నవ్వు ఎందుకో అర్థం కాలేదు.

"అంత నవ్వు వస్తున్నదా!" అన్నాను అపురూపరి వలచినవాడు మోసం చేసి వెళ్ళిపోతే ఏయువతికి అంత నవ్వు వస్తుంది!

"నవ్వక ఏం చెయ్యను?"

గదిలో వెలుతురులాగానే నిశ్శబ్దం అలుముకున్నది. తెలుసుకోవలసింది ఎంతైనావుంది. కాని అన్నీ సంతృప్తమై ఎందుకుకాకుండా పోయింది.

"ఊ! కానిఒక్కమాట చెప్పి వెళ్ళు-అమ్మా నాన్నలకు నిద్రమాత్రలు వేస్తున్నావా!- తప్పుకదూ-?" అన్నాను మందలింపుగా.

"అలా అలవాటు చేశాడు. నేనేం చెయ్యను?"

"ఇకనుంచైనా మానెయ్యి-" అన్నాను

"పాపమో పుణ్యమో, హాయిగా నిద్రపోతున్నారు రోజూ - ఆవేధవ కోపం నేను మానవడమేమిటి? ఐనా నేను మాత్ర తప్పడం మానితే వాళ్ళకు నిద్ర ఎట్లా పడుతుంది" అన్నది సాలోచనగా.

లలినికి సమాధానం చెప్పడం కష్టం,

"ఏమిటి ఈ వెర్రిమొర్రి....."

"పామాట పూర్తికాలేదు ఆమెలో ఆవేశం అవధులు దాటింది.

"షటప్! వెర్రి ఏమిటి? నీకువెర్రి.... రెడ్డికి వెర్రి...."

లలిని ధోరణి అంతుబట్టలేదు. అనవసరంగా ఆవేశపడుతున్నది. ఆ మాటే అన్నాను.

"నన్ను క్షమించు అన్నయ్య....!నీదోషం ఆవేశంలో అనేశాను. నేనేంచెయ్యను చెప్పు-....? శక్తికిమించిన పరిస్థితి ఏర్పడి- సాధించాల్సిన అగత్యం కలిగితే అసమర్థత ఆవేశంగా మారుతుంది" అన్నది నవ్వుతూ

అంతలోదుఃఖం.... వెంటనేగంభీరత.... ....అంతలో నవ్వు.... వెంటనే ఆవేశం. ఇవన్ని మనో వైకల్యం పొందినవాళ్ళ లక్షణాలు. ఎదుటి వ్యక్తుల మాటలకే ప్రాధాన్యంయిస్తూ భావాన్నిఆవేశంగా మార్చుకునే మనుష్యుల ధోరణికూడా మతి భ్రమశం పొందినవాళ్ళ లక్షణాలకు సారూప్యం వుంటుంది. క్షణికమైనమనో వైకల్యం శాశ్వతమైతే పిచ్చితనం. జీవితానికి వలుగుపోటులూ చాపురించేసమటనకు తట్టుకోలేని లలిని ఆతీరున ఉండంలో వింతలేదు,

"ఇందులో నీవుఆవేశపడవలసిన అగత్యం లేదు"శక్తికి మించిన పరిస్థితిలేదు, నీకు యిష్టమైతే అతన్ని వెతికి తీసుకు వస్తాను-" నాకు చేతనైన సహాయం చెప్పాను.

"పిచ్చివాడవులాగా ఉన్నావు. స్త్రీ పాత్రభవంలో జీవితమంటే భయపడిపారిపోయినవాడుతిరిగి జీవితంలోప్రవేశించలేదు. వాళ్ళకు జీవితంలో 'నో అడ్జస్ట్‌మన్ ...." అటువంటి పిరికివాళ్ళనుకట్టుకున్న ఏ స్త్రీ సుఖపడలేదు-" అన్నది నవ్వుతూ.

లలినికి గల సంస్కారం-తర్కదృష్టి అబ్బురపరచాయి, ఇంత జ్ఞాన వంతురాలు అటువంటి దారుణ పరిస్థితిలో ఎందుకు యిరుక్కున్నదో తెలుసుకుంటే జీవితమే అర్థమౌతుంది.

"ఏం చదువుకున్నావు లలినీ-!"అడగకుండా ఉండలేకపోయాను.

"నీవు పట్టి అమాయకుడులా వున్నావే....? దానికిమారు పేరు ఏమిటో తెలుసా!- పిచ్చితనం. చదువేంచేస్తుంది అన్నయ్యా -జీవితం చదువుకోవాలి-" అన్నది శూన్యంగాచూస్తూ.

జీవితం చదువుకోవడమేమిటీవామట్టి బుర్రకు అర్థంకాలేదు.

"జీవితం చదువుకోవడమేమిటి! నీకేమైనా పిచ్చా!"

"అమాలే అనవద్దన్నాను. నీవు కాబట్టి క్షమించాను. జీవితంస్థించి పారి

(మిగతా రేవ పేజీలో

లంక వెంకటరమణ

"ఇంత తెలియదు" అనగానే స్టాణువైయింది.

ఒకటి....రెండు....మూడు.... ఐదు-నిముషాలు గడిచాయి. ఏమనుకున్నదో

"అన్నయ్యా....!" కంఠం జీరబోయింది.

పాక్‌కొట్టినట్లనిపించింది. ఆమె అన్నయ్యా-! అనగానే- నా ఆలోచనల దారపు బంతి చిక్కున పడింది.

ఆమె ఎవరు నేను ఎవరిని? తెలియని వ్యక్తుల మధ్య విశృతమైన పరిస్థితుల్లో ఆకస్మికంగా ఏర్పడిన బాంధవ్యం.... ఏమైనా ఆమె నన్ను "అన్నయ్యా"-అంటే చాలా బాగుంది. ఎటువంటిది లలిని-? ఎంతలో ఎంతమార్పు! కొంచెం తనం నుంచి గంభీరతకు మార్పు-ఆకస్మిక హృదయ పరివర్తన విచిత్రంగా ఉన్నది.

"కూర్చో లలినీ-! ఎందుకు భయపడతావు?"

"భయమా?" నవ్వి- "అది ఎటువంటిదో తెలియనియ్యకుండా పెంచారు. కాబట్టే యిలా తయారయ్యాను-" అన్నది,

ఎవరు కనిపెంచారో వాళ్ళ మీరసేయుక్తాయుక్తాలు తెలియని ఆరోపణ చేసింది.

"....నా పేరు ఎలా తెలుసు మీకు?"

"పాపచెప్పింది-" క్లుప్తంగాఅన్నాను.

"అవును-ఇల్లాగే జరుగుతాయి నాకు తెలియకుండాఅన్నీను-"బాధగాఅన్నది.

"ఏమైనా ఈ సందర్భంలో బాధపడడంలేదు నీవు-చాలా శ్లాఘనీయం"

"చాలా పెద్దమాట అది-అపహ్యించుకుంటున్నాను అను-బాగుంటుంది-" అన్నది వేడుస్తూ.

"ఎందుకు వేడుస్తావ్?"

"వేడవక పంతెయ్యనను? ఆయన అయితే...." వాక్యం పూర్తి కాకుండా చేసింది దుఃఖం.

"మరి నేనేం చెయ్యను?" అంతకన్న వేసేమనాలో తెలియలేదు.

"నాకుకూడా ఇదే అనుమానమా!" నవ్వి "చేతనైతే పడు చాలాగాచే" అన్నది పగలబడి నవ్వుతూ.

ఆమె మాటలతీరు ఎంతగా ఉన్నా నాకు కూడా నవ్వువచ్చింది. స్వరంతో కాఠిన్యంలేదు-మార్దవంవుంది.ముఖంలో పెడవరతనంలేదు- ఆత్మీయత.మాటల్లో మాధుర్యం. అంతకన్న వ్యక్తుల వాకట్టుకునే లక్షణాలు పంచాలాలి.

"....నీకు చేతనైతే ఆయన ఏమయ్యాడో చెప్పవూ-!" నాకు తెలిసి చెప్పాట్లు అందుకు ఆమె ప్రతిమాలు తున్నట్లు అడిగింది. అందులో ఎంతో బాధవుంది. ఆతీరు నన్ను అయించింది.

"తెలియదమ్మా!" అతను నాకు తెలియదన్న అభిప్రాయంతో అన్నాను.

"ఇంత తెలిపిన తరువాత ఎవరో తెలియదంటావేమిటి? రెడ్డి ఎప్పుడు ఈ యిల్లు వదలి వెళ్ళాడు?" నీవెప్పుడు వచ్చావు?.

"తెలియదు- తెలుసుకుంటాము నేను వచ్చి నెల రోజులు అవుతున్నది-"

"తెలుసుకోవడం అనవసరం. తెలియడంలా దగా కోరు అని" అన్నది. కఠినంగా. అంత అందమైన ముఖంలో మార్పు తేలికగా అగుపించింది.

"అతే దగా పడ్డావా-?" సహజంగా అన్నాను.

"ఇంత వరకు జరుగలేదు. అవావాడెలా దగా చేస్తాడు? చాలా కటు మిశ్రమంగా అన్నది. ఎంత దారుణమైన మనస్తత్వమో అర్థమైంది.

"అయితే సరి. మరచి పోవచ్చునుగా.!"

నవ్వింది- తిరిగి నవ్వింది. మళ్ళీ నవ్వింది, అలుగుగా వస్తున్న నవ్వు నాకు భయం తెచ్చింది. ఆవెర్రి నవ్వు ఎందుకో అర్థం కాలేదు.

"అంత నవ్వు వస్తున్నదా!" అన్నాను అపురూపరి వలచినవాడు మోసం చేసి వెళ్ళిపోతే ఏయువతికి అంత నవ్వు వస్తుంది!

"నవ్వక ఏం చెయ్యను?"

గదిలో వెలుతురులాగానే నిశ్శబ్దం అలుముకున్నది. తెలుసుకోవలసింది ఎంతైనావుంది. కాని అన్నీ సంతృప్తమై ఎందుకుకాకుండా పోయింది.

"ఊ! కానిఒక్కమాట చెప్పి వెళ్ళు-అమ్మా నాన్నలకు నిద్రమాత్రలు వేస్తున్నావా!- తప్పుకదూ-?" అన్నాను మందలింపుగా.

"అలా అలవాటు చేశాడు. నేనేం చెయ్యను?"

"ఇకనుంచైనా మానెయ్యి-" అన్నాను

"పాపమో పుణ్యమో, హాయిగా

చరిత్ర పై నెహ్రూ భావాలు

జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తిరీత్యా చరిత్రకారులు కారు. విశ్వవిద్యాలయంలో ఆయన న్యాయశాస్త్రాన్ని అధ్యయనం చేశారు. జీవశాస్త్రంలో కూడా పట్టభద్రులయారు. అయినప్పటికీ ఆ మహాపురుషుడు తన జీవితాన్ని భారత స్వాతంత్ర్య పోరాటానికే అంకితం చేశారు. ఆ జాతీయ విమోచనోద్యమంలో సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు, వాటి స్వభావాన్ని గురించి అర్థం చేసుకోవడానికి ఆయన ప్రయత్నించేశారు. అందుకోసం ఆ సంఘటనల పుట్టు పూర్వోత్తరాలను పరిశీలించవలసి వచ్చింది.

భారత ప్రజలు సాగించే జాతీయ స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించవలసి రావడంతో చరిత్ర పరిశీలనకు ఆయనకు ఎక్కువతీరిక లభించలేదు. అందుచేత జైలులో వున్న కాలంలోనే ఆయన ఆపని చేయగల్గారు.

1930లో, సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నందుకు, ఆయనను, బ్రిటిషు వలసరాజ్యాధిపతులు జైలులో పెట్టినప్పుడు, ప్రపంచ చరిత్రపై తొలి పుస్తకాన్ని రచించారు. ఆ కాలంలో వివిధ దేశాల చరిత్రను గురించి ఆయన ఎక్కువగా చదివారు దానిపై తమ భావాలను, నమ్మకాలను, తమ కుమార్తె ఇందిరకు రాసిన లేఖలో వ్యక్తపరిచారు. అప్పుడు ఇందిర బాలికగావుండేది, ఆ లేఖలు చాలా సులభమైన భాషలో రాయబడ్డాయి. తరువాత వాటన్నింటినీ ఒక పుస్తకంగా ప్రచురించారు.

మార్క్స్ లెనిన్‌ల ప్రభావం

చరిత్రను అధ్యయనం చేసేటప్పుడు నెహ్రూ దానిలో సంఘటనలను గురించిన వర్ణనలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు కారు. ఆ సంఘటనలకు కారణమైన విషయాలపై నే ఎక్కువ ఆసక్తి చూపేవారు. అందుచేత సేఆయన, చరిత్రను గురించిన వివిధ భావాలను పరిశీలించారు. మానవ సమాజాభివృద్ధిని నడిపే మాత్రాలను అర్థం చేసుకోడానికది ఆయనకు తోడ్పడింది.

మార్క్స్, లెనిన్‌ల గ్రంథాలను అయన అధ్యయనం చేశారు. "భారత దర్శనం" అనే తమ గ్రంథంలో ఆయన మార్క్స్, లెనిన్‌లరచనల అధ్యయనం వల్ల ఎక్కువ ప్రభావం కలిగిందనీ, చరిత్రమూ సమకాలీన దివీ తాన్ని మాతన దృక్పథంతో చూడడానికి తోడ్పడిందనీ పేర్కొన్నారు.

ఆయన రచించిన "ప్రపంచ చరిత్ర" లో ఎనిమిది అధ్యాయాలు, సోషలిజం యొక్క అభివృద్ధిని గురించీ, కార్ల

చిత్రభూమి

న్యూయార్క్‌లో "ది గైడ్" ప్రీమియర్

దేవానంద్, పెర్ల్‌బక్, చెడ్ డానియెలెస్కీ కలసి నిర్మించిన "దిగైడ్" ఇంగ్లీషు చిత్రం ప్రీమియర్ ఫిబ్రవరి 8న తేదీన న్యూయార్కులో జరిగినది. తొలిరోజు ప్రదర్శనకువచ్చిన దబ్బంతా పెర్ల్‌బక్ ఫౌండేషన్‌కు విరాళంగా ఇచ్చారు.

భారతదేశాన్ని ఎన్నడూ చూడని అమెరికన్లకు ఇండియా నేడు ఎదుర్కొంటున్న సమస్యలను తెల్పడానికి "గైడ్" "బాగా ఉపకరిస్తుంది. ఇండియా వాచీ నకళలు, సంస్కృతి, సంప్రదాయాలు, తత్వసౌందర్యంతోపాటు, అధికజనాభా, దారిద్ర్యం, అమాయక పల్లెప్రజలు అనే ఈ చిత్రంలో వాస్తవస్థితికి దీటైనంత దగ్గరలో చూపించారు.

దేవానంద్ ప్రతిభావంతమైన నటన, కమనీయమైన సంగీతం, శరవేగంగా సాగిపోయే పన్నివేళ పరంపర, విదేశీయులను బాగా ప్రభావితులను చేసినది - న్యూయార్క్ పత్రికలు రాశాయి. అన్ని చిత్రాల సమీక్షలు వ్రాశాయి.

"డెయిలీ న్యూస్" దీనికి ఉత్తమ వర్గానికి చిహ్నమైన నాలుగు నక్షత్రాలు మార్కును ఇచ్చినది. చిత్రం ఫోటోగ్రఫీని, వివిధ పన్నివేళలకు బ్యాగ్రౌండ్‌గా ఎన్నుకొన్న పరిసరాలు భారతీయ సంస్కృతిని, శిల్పకళా సంపదను అన్ని పత్రికలు ప్రశంసించాయి.

"న్యూయార్క్ టైమ్స్" చిత్రాన్ని సమర్థించినది. "ఈ చిత్రం ఇండియా సమస్యలను గ్రహించకానికి స్పష్టమైన ఇటూన్నేదీ మన కందించదు. దృశ్యవర్ణన కలర్ ఫోటోగ్రఫీకి తగినంత ఉన్నత ప్రమాణంలో లేదు." జనసమూహాలు, భారతదేశపు ప్రకృతి సౌందర్యం. ఇతర బ్యాక్ గ్రౌండ్ దృశ్యాలు పెర్ల్‌బక్ చానియెల్స్‌కీ స్క్రిప్టు ప్రధానిన చిత్రం కోసం ఉద్దేశించిన దేవా అని అనుమానం కలుగుతుంది."

"న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ ఇలా వ్రాసినది:

కథను చక్కటంత సాగదీసికెప్పారు. ప్రధయితలు పన్నివేళాలు, పెట్టింగులలో మునిగిపోయారు. ఒక పన్నివేళం మరొకదానికి మారినప్పుడు మూల స్వభావమున్నవుకాని, పాత్రలనువారు మేకుకువెళ్ళినట్టుగా గోచరించరు.

* * *

తోడునీడ

విజయభట్ వారి "తోడునీడ" లో శారదమతి ఎన్. టి. రామారావు రెండవ భార్యగా నటిస్తున్నది. ఈ చిత్రంలో జమునకు కూడా ముఖ్యపాత్ర ఉన్నది. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు నిర్మాతలు ఎన్ ఎస్ భట్, ఎ. రామిరెడ్డి.

హోమివాడియా సస్పెన్స్ చిత్రం

1927లో మూకీల రోజునుండి చలనచిత్రరంగంలో ఉన్న సుప్రసిద్ధ దర్శక నిర్మాత హోమివాడియా. తొలిసారిగా జసవంత్ పిక్చర్స్‌కు ఒక సస్పెన్స్ చిత్రాన్ని డైరెక్టుచేస్తున్నారు.

"నేను నా ఛాయా" అనే పేరుగల ఈ చిత్రాన్ని తెలుపు నలుపులో నిర్మిస్తారు. జసవంత్ పిక్చర్ వారి మరో చిత్రం "అలీబాబా 40 దొంగలు"లో నాయక పాత్రధారి సంజీకుమార్ దీని లో ప్రధానపాత్ర ధరిస్తున్నారు.

సురేశ్ పిక్చర్స్ చిత్రానికి మూడు పాటల రికార్డింగ్

సి. ఎస్. రావు దర్శకత్వం వహించే సురేష్ పిక్చర్స్ వారి తొలి జానపద చిత్రానికి సంగీత దర్శకుడు వేణు మూడు పాటలు రికార్డు చేశారు.

మొదటి రెండు పాటలను ఆరుద్ర వ్రాశారు. ఇందులో ఒకటి యుగళ గీతం ఘంటసాల, సుశీల పాడినది తెరమీద కాంతారావు, రాజశ్రీ పాడారు. రెండవది యుగళ గీతమే పాడినవారు పి. సుశీల. రెంగళూరు ఆత్మ చిత్రంలో ఈ పాటను మీరు రాజశ్రీ ఒక రామచిలుక పాడినట్టుగా చూస్తారు. మూడవపాట దాశరథి వ్రాసినది. ఈ పాటను చిత్రంలో నాగకన్యగా ఎల్. విజయలక్ష్మి పాడుతుంది. పాటపాడినది ఎల్లారీశ్వరి. ఈ పాట శాలూకు పన్నివేళాన్ని ఈసారి షూటింగ్ పెడ్యూలులో చిత్రీకరిచ్చారు.

ఈ చిత్రంలో కాంతారావు, రాజశ్రీ ఎల్, విజయలక్ష్మి, రాజనాల, బాలకృష్ణ, పద్మనాభం, కె.వి.ఎస్, శర్మ సురభి బాల సరస్వతి నటిస్తున్నారు.

సముద్రాల జూనియర్ సంభాషణలు వ్రాశారు, కెమరా అన్నయ్య ప్రొడ్యూసరు డి. రామానాయుడు.

పద్మశ్రీ వారి హాస్యరస ప్రధాన చిత్రం "ప్రేమించిచూడు"లో అక్కినేని, కాంచన, రాజశ్రీ

"నీలాఆకాశ్" కుభారీయెత్తున షూటింగ్

కిరణ్ ప్రొడక్షన్స్‌వారు ఈమధ్య తమ "నీలాఆకాశ్" చిత్రంలో కొన్ని ముఖ్య ఘట్టాలను చిత్రీకరించడానికి గాను ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారి విమానాన్నొకదానిని రెండు రోజులపాటు కిరాయికు తీసుకున్నారు. ధర్మేంద్ర, మహమూద్ ఈ చిత్రంలో కామెడీ పాత్రలు నిర్వహిస్తున్నారు.

ఈ దృశ్యాలను ఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో చిత్రీకరించారు.

ఢిల్లీలోను, ఛండీగఢ్‌లోను ఇటీవల ఈ చిత్రానికి పాటల దృశ్యాలను చిత్రీకరించారు. ఇందులో ఒకటి బృంద నృత్యం అభినేత్రి మాలాసిన్హాతో 22 మంది అమ్మాయిలు నృత్యంలో పాల్గొన్నారు. ఢిల్లీలోని బుద్ధజయంతి పార్కులో దీని చిత్రీకరణ జరిగినది. రెండవ దృశ్యం ఛండీగఢ్‌లోని పింజోర్ గార్డెన్స్‌లో చిత్రీకరించారు.

ఈబౌట్‌డోర్ షూటింగ్ పైన నిర్మాత, దర్శకుడు రాకేంద్రభాటియా వేలకొద్దీ రూపాయలు ఖర్చుచేశారనిచెబుతున్నారు.

"నీలాఆకాశ్" విమాన పైలట్. ఎయిర్ హోస్టెస్ ప్రణయగాథ దీనిలో ఇంకా శశికళ నటిస్తున్నారు.

రాజామెహదీ అలీఖాన్ వ్రాసిన పాటలకు మదన్‌మోహన్ సంగీతం కూర్చారు.

* * *

1964లో ఉత్తమ బ్రిటిష్ నటుడు అటెన్‌బరో

ఫిలిమ్ విమర్శకుల నిర్ణయం

రిచర్డు అటెన్‌బరో: 1964లో ఉత్తమ బ్రిటిష్ నటునిగా బ్రిటిష్ ఫిలిమ్‌విమర్శకుల గిల్డ్ నిర్ణయించినది. ఢిల్లీ అంతర్జాతీయ ఫిలిమ్ ఉత్సవాలకు అటెన్‌బరో హాజరై మహాత్మా గాంధీ ఫిలిమ్ షూటింగ్ సందర్భంలో ఇండియాలోనే ఉన్న సంగతి తెలిసినదే.

"సీయార్స్ ఆన్ ఎ వెట్ ఆఫ్టర్‌నూన్" ఫిలిమ్‌లో నటనకు అటెన్‌బరోకు ఈ బహుమతి లభించినది అమెరికన్ నకిటిమ స్టాన్లీ ఆ ఫిలిమ్‌లో నాయికగా నటించినది.

చందమామా వారి "దొరికితే దొంగలు" లో ఎన్. టి రామారావు, జమున

"ఎవరన్నారివి కన్నులని"

"దొరికితే దొంగలు"లో సినారె సుమధురగీతాలు

తెలుగు చలన చిత్రరంగంలో ఇది వరకెన్నడూ కనివిరుగని సైన్స్‌ఫిక్షన్ చిత్రం చందమామా వారి "దొరికితే దొంగలు" సంగీత సాహిత్యాలలో కూడా కొత్త రికార్డు స్థాపించబోతున్నది.

సీ. నారాయణరెడ్డి ఈ చిత్రానికి మధుర భావ భరితమైన పాటలు వ్రాశారు. ఇందులో ఘంటసాల, సుశీల పాడిన "ఏవరన్నారివి కన్నులని" అనే పాట పాటే లేనిది "ఎగురుతున్నది యవ్వనం" అన్న మరో పాటను ఆకాశంలో ఎగిరేకారులో ఎన్. టి రామారావుపై అత్యద్భుతంగా చిత్రించారు.

దాశరథి వ్రాసిన "చిక్కావే మామయ్య" అన్నది మధురసగుళిక. సాహిత్య సృష్టిలో కవులు స్వరకల్పనలో సంగీత దర్శకుడు ఒకరినిమించి ఒకరు ఉన్నత పరిమాణాలను సాధించారని పోటీపడ్డారు పలితం ప్రేక్షకులకు కమ్మని విందు

* * *

"తేనె మనసులలో" తియ్యని పాటలు

భావగర్భితమైన సాహిత్యం సుమధురమైన సంగీతంతో లోగడ "మంచిమనసులు" "మూగమనసులు"ను నిర్మించి ఆంధ్ర ప్రేక్షక హృదయాలను దోచుకున్న జాబూమూనీస్‌వారు తమ ప్రస్తుత వర్ణచిత్రం "తేనె మనసులలో" కూడా పాతసంప్రదాయాన్ని నిలబెట్టుకున్నారు. అతేయ. దాశరథి కలాల నుండి వెలువడిన సాహిత్యానికి కె. వి మహదేవన్ మధురస్వరాలు కూర్చారు

"ఎందుకని" అనే శ్రీనివాస్, సుశీల పాడిన పాట శిఖరస్థాయి నందుకున్నది దీన్ని రామమోహన్, సంధ్యారాణి సుకళ్యలపై చిత్రీకరించారు. ఇంకా పదుపాటలు ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. "దివినుండి" అని ఘంటసాల, సుశీల పాడిన మరోయుగళ గీతం వైవాహిక జీవితంలో ప్రతి పురుషుడు తనభార్య స్వర్గంనుండి తనకు ప్రత్యేక కానుకగా వచ్చిన దేవకన్యఅని భావించిపడే పొరపాట్లను చక్కగా వర్ణిస్తుంది. కాని వాస్తవానికి భిన్నంగా చిత్రంలోని ఈపాట నిజానికి దేవకన్యవంటిదే.

దాశరథి మరోపాట ఈ వారంలో చిత్రీకరించ వలసినది. కానీ వాయిదా వేశారు. శృంగార రస ప్రధానమైన ఈ పాటను విశాఖపట్నం వర్తకి జయశ్రీపై చిత్రీకరిస్తారు.

ఈ చిత్రం ఏప్రిల్ కానుకగా వస్తున్నది. చిత్రంలో అంతా కొత్తనటీనటులేనన్న విషయం పాఠకులకు తెలియనిది కాదు.

"సైనికోద్యోగులకు గుఱ్ఱపు స్వారీలో శిక్షణ యిచ్చే కేంద్రం"

తూర్పు రంగంలోని ఒక అగ్రగ్రామ ప్రాంతంలో సైనికోద్యోగులు, సైనికులు ప్రతి ఉదయం, సాయంత్రం వ్యాయామం చేస్తారు. లేక ఆటలు ఆడుతారు. కురచగా బలిష్టంగావున్న ఒక అశ్వికదళ ఉద్యోగి ప్రతిరోజూ గుర్రం మీద స్వారీ చేస్తారు. సూర్యుడు ఉదయించక పోవడమైనా జరుగవచ్చును కాని, ప్రతి రోజూ సరిగా అదేవేళకు ఆ ఉద్యోగి మాత్రం వెడల్పాటి దొరటోపి, చేతిలో కొరడా ధరించి గుఱ్ఱం మీద రౌడుతీస్తాడు. అయన వెనకాల మరో 12 మంది అశ్వికులుకూడా స్వారీచేస్తారు. గుఱ్ఱపు స్వారీకి అవసరమైన దుస్తులు ధరించి అనేక మంది యువసైనికోద్యోగులు కూడా అక్కడికి వస్తారు.

ఇదేయువసైనికోద్యోగులకు గుఱ్ఱపు స్వారీలో శిక్షణయిచ్చే కేంద్రం. ఆ అశ్వికదళ ఉద్యోగి ఈకేంద్రం నిర్వాహకులు. సైనిక అశ్వికదళంలో ఆయన దీర్ఘకాలంపనిచేసి అనుభవం గడించారు ఇది కేవలం శిక్షణ పాఠశాలకాదు. ఇది ఒక క్లబ్బు. సైనికోద్యోగులు తీరుబడి సమయంలో గుఱ్ఱపుస్వారీ చేస్తుకోడానికి పాఠశాలలన్నీ అక్కడవున్నాయి. దేశం మొత్తంమీద అట్టివి అనేకం వున్నాయి.

అశ్వాలపట్ల సైనికులకు అభ్యాసాసాగముమున్నది. అది ఒక పెద్ద కథ. పూర్వం దండయాత్రలకెళ్ళే యోధులకు గుఱ్ఱం ఎంతో ఉపయోగంగా వుండేది. వారు అశ్వారూఢులై శతసహస్రయోజనాలు పయనించి దండయాత్రలు జరిపేవారు. అశ్వారూఢులే సింగిలుఖాన్ జాబర్ అనంటి మహాయోధులకు అశ్వాలెంతో సహాయపడ్డాయి. మొదటి ప్రపంచయుద్ధం వరకూ అశ్వికదళాలు యుద్ధంలో జయాపజయాలు నిర్ణయించేవి.

టాంకులు, జెట్ విమానాలు వాడుకలో వున్న ఈ యుగంలో యుద్ధానికి సంబంధించినంతవరకూ గుఱ్ఱాల ప్రాముఖ్యం తగ్గింది. అయినప్పటికి గుర్రాలపట్ల సైనికులకు మోజు తగ్గలేదు. గుఱ్ఱపుస్వారీ మంచి వినోదంతో కూడిన క్రీడ. ప్రపంచదేశాలలో అనేక చోట్ల యిప్పటికి సైన్యంలో భాగంగా అశ్విక దళాలున్నాయి. అయితే యుద్ధంలో ఇప్పుడు వాటిని ఎక్కువగా ఉపయోగించడంలేదు.

యువ సైనికోద్యోగులలో ఆత్మవిశ్వాసాన్ని ధైర్య సాహసాలను పెంపొందించడానికి ఈ అశ్విక శిక్షణ పాఠశాలలు నెలకొల్పబడినవని ప్రధాన నిర్వాహకులన్నారు. చక్కటి రౌతు అయిన సైనికుడు యుద్ధానికి బాగా పనికి వస్తారు. పర్వత యుద్ధానికి ఈ శిక్షణ బాగా పనికి వస్తుంది. ఇక్కడ శిక్షణ దశలవారీగా యిస్తారు. గుఱ్ఱపుస్వారీలో విశేషాను భవం సంపాదించిన వారు ఢిల్లీలో పరేటా జరిగే అశ్విక ప్రదర్శనంలో పాల్గొనవచ్చు.

గుర్రాల అలవాటు, గుర్రాల సంరక్షణ, జీను బిగించడం మొదలైన విషయాలలో వారికి శిక్షణ యిస్తారు. మంచి రౌతు తన అశ్వం యొక్క తత్వాన్ని బాగా అర్థంచేసుకొని వుపయోగిస్తాడు. గుఱ్ఱపు స్వారీతోపాటు. పోయాడు. విజయం అతిగినంత వరకు వివిధ విషయాలన్నీ శిక్షణ పొందేవారికి తెలియచేస్తారు.

"అడ్డంతిరిగినకథ"

(4వ పేజీ తరువాయి)

పోయినివాళ్ళు వాళ్ళను క్షమించకూడదు రెడ్డి ఒకవేళకనబడితే....." ఆగిపోయింది.

"అన్నయ్యా-! ఆగోడమీదఅడ్డమ్ము ఉండాలి పమైంది?" అన్నది నీరియస్‌గా.

"అతనిపేర్లు-ఆ అడ్డమ్ము-వద్దన్న కొలది అగుపిస్తుంటే చెరిపేసాను. అడ్డము బాగా గుర్తున్నదిలే. అక్కడ నుక్కుంటే తెలుస్తుందా ?" అన్నాను ఉత్సాహంగా.

"తెలియవచ్చు. ఒకవేళ కనబడితే యిక్కడకు తీసుకురా ! జీవితంలో మమతాకాంక్షవ్యాలను పెంచి ఒక్కసారి చెప్పకుండా ఇలా వెళ్ళిపోయేవాళ్ళను క్షమించకూడదు. బ్రతికివుంటే వెతికి సాధించాలి, చస్తే — చచ్చిసాధించాలి ! రెడ్డి చెప్పకుండా నన్ను వదలి వెళ్ళిపోయాడుకదూ-! " అన్నది నన్నగా ఏడుస్తూ.

లలిని ఈ తీరున మాట్లాడడం ఆశ్చర్యం కలిగించింది. కొన్ని నిముషాల క్రితం అనురాగపూరితమైన ఆ మెహృదయం ఎటువంటిదో చూచాను. లైటు వెలిగినతర్వాత కథఅడ్డంతిరిగింది. కర్కశమైన కఠినశిలగా గుర్తించాను. ఎంతలో ఎంతమార్పు ? ఇంత ఆకస్మికమైన మార్పు సహజమా !

చాలా అసహజంగా మాట్లాడుతున్నాను లలినీ ! రెడ్డిని అంత గాఢంగా ప్రేమించినచానవు..... పగంతో పే అందుకున్నది లలిని.

"నినిమా డైలాగు కొడుతున్నావు అన్నయా-! ఘాటుప్రేమ సాగినంతవరకే-! ఈ కథ చాలా అసహజంగా నడుస్తున్నది-" అన్నది కాగితాన్ని మడతలుపెడుతూ మాట్లాడుతున్నంతసేపూ ఆ కాగితాన్ని అలా మడతలు పెడుతున్నది. అది ఆమె మనఃస్థితికి అద్దంవంటిది.

"నీమాటలు నాకు అర్థం కావడంలేదు కథ పమిటి ? అసహజంగా నడవడమేమిటి?" అన్నాను.

"అదే-! సాఫీగా సాగవలసిన జీవితం ఒడుదుడుకులతో నడిస్తే కథలాగా వుండదూ-? అసలు నేను యిక్కడకు వచ్చి నితో మాట్లాడడం సహజంగా వున్నదా-! ఇదే రెడ్డి అయితే ఒక కథ రాసేసేవాడు-" అన్నది కాగితాన్ని ఉండగా చేస్తూ.

రెడ్డి ఎవరోగాని అమాయకురాలైన లలిని జీవితంలో నిప్పులుపోళ్ళాడు. లలిని రెడ్డినిమరచిపోవడం మంచిది. జీవితంఒక ప్రభావానికి లోనైన తర్వాత ఆశక్తిని మరచిపోవడం సాధ్యమా! తెలియదు-కనుకనే ప్రయత్నించాను.

"నీ జీవితం సాఫీగానే నడుస్తుంది. రెడ్డి తప్పక వస్తాడు. నీకు ఇష్టమైతే"

"తప్పకుండా పిలుచుకురా - తన్ని తగలేస్తాను." అన్నది ఆవేశంతో-

ఆమెలో కలుగుతున్న మనోపరివర్తనం రెడ్డిసేరు తేవడం మంచిది కాదని చెప్పింది.

"ఏరేలే లలినీ-! చాలా పొద్దుపోయింది. హాయిగా నిద్రపో ఇరిగింది మక్కపో-!"

"నవ్వింది. తిరిగినవ్వింది. మళ్ళీనవ్వింది. అలాతరంగాలుగాలమెకు నవ్వు ఎందుకు వస్తున్నదో అర్థంకాలేదు అర్థంకాని ఆలోచనల దారం పుటుక్కున తెగింది.

లాఫింగ్ గ్యాస్ పీల్చినట్లుగా యింకా నవ్వుతునేవుంది. లలినీ-! ఎమిటిది?" అన్నాను గట్టిగా కోపంతో. ఒక్కసారిగా నవ్వు ఆగిపోయింది.

"నవ్వకపోడవమంటావా అన్నయ్యా-" అన్నది జాలిగా.

"అయ్యో-!" అన్నించింది నాలో-

"చాలా రాత్రి గడచింది. రేపు చూదాంలే అమ్మా!" అన్నాను పాసుభూతితో వాత్సల్యంగా.

లలిని వెళ్ళిపోయింది. ఆరాత్రి నిద్రపట్టలేదు. అదో అనుభవం. అనుభవం అంటేనే అనుకోనిది. ఆలోచనల దారంబంతి విచుకుంది. ఏమైనా ఆమె "అన్నయ్య" అనడం బాగున్నది అనుకున్నాను చాలాసార్లు.

* * *

తెల్లవారేసరికి లలిని యిల్లుఅంతా గందరగోళంగా వున్నది. ఆరాత్రి పమని అనుమానించానో అదే జరిగింది. ఇంట్లో "గమాక్సిన్" అంతా నీళ్ళలో కలిపి తాగిందట-లలిని పట్టి ఆవేళపరుగాలు దుఃఖము-భయము-జాలి - అసహ్యము కలిగివాయి. చెయ్యగలిగింది ఏమీలేక ఊరుకున్నాను.

కేవలం కథకోసమే అన్నట్లుగా చిత్రమైన సంఘటన జరిగింది. పదిగంటలకు హోటల్‌కి బయలుదేరలోకున్నాను. ఇంటి ముందు టాక్సీ ఆగింది. నేనెరుగని వ్యక్తి గ్లాస్కో పంచ-గ్లాస్కో లాల్చీ బుఱ్ఱమీసాలు- మందపాటి కళ్ళద్దాలు చాటున ఎదుటి వ్యక్తి ఉనికిని కూడా గమనిస్తున్నట్టుండని చూపులు గడ్డిబండివంటి మనిషి ఎవరో తరుముకు వస్తున్నట్లు నడుస్తుంటే వింతగానే ఉంది చూడడానికి అందుకు తగినట్లుగా మాటలు. హాళ్ళల్లో కరవుంటే క్రియవుండదు. ఆయనతో పరిచయం పట్టుమని ఐదు నిముషాలు కాలేదు. కనీసం పేరు తెలుసుకునే సావకాశం యియ్యలేదు.

"వాడు ఎటు వెళ్లాడు-" ఇంకా నన్ను సమీపించకుండా వేసిన ప్రశ్న.

"మీరెవరు? ఎవరు కావాలి?" చాలా గౌరవంగా అడిగాను.

"....బైము లేదోయి.... వాడే.... రెడ్డియ్యకావాలి.... వెధవ.... సమయానికి ఉండడు....అంతావేస్టు.... అన్నాడు తేబులు వెదుకుతూ.

ప్రపంచంలో కథలకు పనికి వచ్చే వ్యక్తులు చాలా మంది అగుపిస్తారు. లలిని అన్నట్లు "రెడ్డి" కనుక ఈ కథ వ్రాస్తే వచ్చిన పెద్ద మనిషి పుష్కిగల కథకు సజీవమైన పాత్ర అవుతాడు. కథ సహజంగా వుంటుంది. నేను వ్రాస్తే ఆ పెద్ద మనిషి కథలో యిమడడు. అందుకే పేరు కూడా అడగలేకపోయాను.

"రెడ్డియ్య"- అంటే రెడ్డి కాదా- చురుక్కున కలిగింది ఆలోచన.

"రెడ్డి కావాలా అండి!" అన్నాను పంక్తిస్తంగా. అటువంటి వాళ్ళతో క్లుప్తంగా మాట్లాడడం సముచితం.

"ఆఁ-! ఆగాడిదే—వచ్చిన తర్వాత రమ్మని చెప్పు. ఈ కవరువాడికియ్యి— అంతా అందులోనేవుంది—నలభైరూపాయలుకూడా ఉన్నాయి — "అంటూనే వెళ్ళిపోయాడు. టాక్సీని సమీపించకమునుపే "పోనియ్యవోయి—అంటూ చేక్సీ ఎక్కాడు.

విస్మయంనుంచి తేరుకునేసరికి కారు వెళ్ళిపోయింది. కవరు నాదగ్గరఉన్నది. రెడ్డికి చేర్చవలసిన బాధ్యతవాది. అతను ఎవరో నాకుతెలియదు. చేరుయింట్లో! గోడలమీద చూడడం మినహా మరేమీ తెలియదు నామనోఫలకంమీదశాశ్వతంగా ముద్రపడిన అడ్డము ఒకటి ఉన్నది. అది బహుశః సత్యపాల్ రెడ్డి వ్రాసినదైయుండవచ్చును. భోజనంచేసి ఆలిడ్స్‌కు బయలుదేరాను. పందులో యిల్లు తేలికగా యిల్లు కనుగొన్నాను కాని యింట్లో ఎవ్వరూలేరు. ఒకపాలి కాదు, నాలుగుసార్లు వెళ్ళాను ఇక రెడ్డి జాడ తెలుసుకుంటామన్న ఉత్సాహం పోయింది. అయితే వాదగ్గర ఉన్న కవరు ఒక ఐదువైంది, ఏమీతోచక అడ్రస్‌ను అడిగాను పలహా.

"అతను అగుపించడు. అసలు కనిపిస్తే బాగుండదు. కథల్లో రెడ్డి కనిపిస్తాడు నిజంగా అతను ఏమయ్యాడో లలినికే తెలియదు! మీలు ఎలా తెలుస్తుంది? పోతే-కవరు విషయం ఆ పెద్ద మనిషి ఎలా వచ్చి యిచ్చాడో అలాగే తీసుకుపోతాడు-" అన్నాడు మిత్రుడుఅజీజ్.

అన్నట్లుగానే ఆ మరునాడు రాత్రి ఆదరాబాదరాగా కవరు తీసుకుపోయాడు. నిజంగా అతిగినంత వరకు కథకుసంబంధించినంతవరకు జరిగినది-

జీవితమంటే రోసిన లలిని చచ్చిబ్రతికిన్నా అభిప్రాయంలో. యిక ఆ మెమరణం అంటే భయంతో వణికిపోతుంది.

ఆ సాయంత్రం పాపను తీసుకుని వాగడికి వచ్చింది లలిని.

"గమాక్సిన్ ఎందుకు ఉపయోగిస్తారన్నయ్యా?" అన్నది నవ్వుతూ.

"ఎందుకేమిటి! అది క్రిమి సంహారిణి"- అన్నాను సాధారణంగానే.

"అతే నాపొట్టలో ఉన్న క్రిములన్నీ చచ్చిపోయి వుంటాయి. డాక్టరు చెయ్యలేనిపని చేశాను," అన్నది విపరీతంగా నవ్వుతూ.

నిజంగా ఆమె చేసిన జోక్ నాకే నవ్వుతెచ్చింది. కాని వెంటనే కోపం కూడా వచ్చింది.

"లలినీ-! ఏమిటి? చేసింది పిచ్చిపని. పైగా నవ్వేలా వస్తుంది?" అన్నాను మందలింపుగా.

"అమాటే అనవద్దాన్నాను. ఎవరికి పిచ్చి? నాకేమీకాదు. నీకు పిచ్చి రెడ్డికి పిచ్చి, లేకపోతేనేమ బ్రతికి పాడాం చేదేమిటి?" అన్నది కోపంతో-

మారడానికి యిష్టపడని లలిని మారమని చెప్పేవాళ్ళంటే యిష్టపడదని తెలుసు ఎంత వద్దు అన్నా రెడ్డిని మరువలేకపోకున్నది.

"అయినదేదో అయింది-మరచిపో లలినీ-!"అన్నాను ఓదార్చుగా.

ఎప్పటిలాగానే నవ్వింది. మళ్ళీనవ్వింది అలలు అలలుగా వస్తున్న నవ్వుకు అంతు లేకపోయింది. ఈ మారు నవ్వుకు హద్దు లేకుండా వున్నది. ఎందుకో"మరచిపో" అన్నప్పుడల్లా నవ్వుతున్నది. నవ్వుపాలిట మహామంత్రమేమో అమాట.

"లలినీ-!" బిగ్గరగా అరచాను.

ఇంకా నవ్వుమానేవుంది. అనవ్వులోనే ప్రాణం వదలేస్తుందనిపించింది. పాపయింటికి పరుగెత్తుకువెళ్ళి తల్లి దండ్రులను పిలుచుకు వచ్చింది.

నవ్వినవ్వి స్పృహతప్పకుండా పడిపోయింది. ఎంతో పరిచర్యలుచేసినతర్వాత తేరుకున్నది.

"ఏమిరోగమో ఏమో బాబూ! ఎన్ని మందులు యిచ్చినా తగ్గడంలేదు-" అన్నది కుమిలిపోతూ లలినితల్లి.

"ఎంత కాలం మంచి ఈ వ్యాధి" అన్నాను.

"నాలుగేళ్ళనుంచి "అన్నాడు లలిని తండ్రి.

లలినికి మానసిక సంబంధమైన జబ్బు అని నేను గ్రహించాను. ఆమె అంతరంగికజీవితం ఎరుగుండి చికిత్స చెయ్యగల వైద్యుడుకావాలి. ఆమెహృదయంకన యిటువంటిదని కనీసం తల్లి-దండ్రులకైనా తెలుసన్న నమ్మవంటేలేదు. ఆమె వంటి పరిస్థితిలో వ్యాధినివారణ ఎంతవరకు సాధ్యమో తెలియదు.

"మునుపు ఈ యింట్లో సత్యపాల్ రెడ్డి అనే అతను ఉండేవాడు తెలుసా మీకు-" అన్నాను, లలిని తండ్రిని ప్రక్కకు పిలచి.

తెలియకేంబాబూ ! ఆదౌర్భాగ్యుడి వల్లనే దీనికి ఈజబ్బు....."అంటూనే వెళ్ళిపోయాడు.

నాకు ఏమీ అర్థంకాలేదు. కాని నిండైన జీవితం పాడై పోతున్నదనేబాధ 'అన్నయ్యా-' అని పిలచి మమతను పెంచింది. అసలువిషయంతెలుసుకుంటామని వెంటనే ఆలిడ్స్‌కు వెళ్ళాను. అదృష్టవశాత్తు రెడ్డి అగుపించాడు.

చిత్రమేమిటంటేఅతనుసత్యపాల్ రెడ్డి కాదు. అతనిపేరు రాజారెడ్డి. సత్యపాల్ రెడ్డి శాశీచేసిన తర్వాత ఆ యింట్లో రాజారెడ్డి చేరాడు. అతరువాత నేను చేరాను. అసలునంగతి రాజారెడ్డి చెప్పాడు.

"ఆ యిట్లో ఎవ్వరూ నెలరోజులు కూడా ఉండరండీ-!"

"ఎందుకు-?" ఆశ్చర్యం కలిగింది.

"సత్యపాల్ రెడ్డి దయ్యమై ఆఇంట్లో తిరుగుతున్నాడని అంటారు చాలామంది కానీ నమ్మనునేను. మేమిద్దరం జీవితాజీవులుగా మెలిగేవాళ్ళం. అతని ఆత్మ అంతనీచమైనది కాదు. ఏమోగాని నేను ఆయింట్లో వుండలేక పోయాను. ఆ అమ్మాయి ఎప్పుడైనా రాత్రిపూట మీగదికి వచ్చిందా ?" అన్నాడు సిగరెట్టు ముట్టించి.

సత్యపాల్ రెడ్డి....భూతమై...అంతా అగమ్యంగా వుంది. వివరణ అడిగాను

"లలిని, రెడ్డి ప్రేమించుకున్నారు. వాళ్ళ అన్యోన్యత నాకు తెలుసు. కాని ఆ ప్రేమ విఫలమైంది. భరించలేక అతను లాబరేటలో ప్రయోగంచేస్తూ 'సల్ఫాసయనైడ్' త్రాగాడు. లోకులు పలుగాకులు. అతని తుషిత ఆత్మ ఆ గదిచుట్టూ తిరుగుతున్నదంటారు. కాని లలిని మాత్రం మానసికంగా మరణించింది. ఇంకా సత్యపాల్ రెడ్డి బ్రతికి వున్నాడను కుంటూంది...."

"పొద్దు అవండి....తర్వాత కథ వద్దు"

లలినికి మతిభ్రమణం.....దురదృష్టం నిజంగా నేనే సచ్చివాడనయ్యా వచ్చి.

చింది. దబతే ఆమె నాతో వంటరిగా మాట్లాడడం మతిభ్రమణ చర్య-!

మతి భ్రమణం ఒక్కతీరున ఉండదని. మేరపుల్లాకూడా కావచ్చని ఎక్కడో చదివాను. ఆమె నా గదికి రావడం స్థిమితంలేని స్థితిలో అయివుండవచ్చును. లలిని జీవితం తలుచుకుంటే కన్నీరు కారిపోదు.

అమరునాడే యిలు శాశీచేసి మరో చోట కుదుర్చుకున్నాను. రెడ్డి లు గా బాంధవ్యం పెంచిన లలిని ఎక్కడున్నదో.

ఆసిఫ్‌చిత్రంలో యురోపియన్ నటునికి నాయకపాత్ర

గురుదత్ మరణంవల్ల ఆగిపోయిన ఆసిఫ్ భారీవర్ణచిత్రం "లవ్ అండ్ గాడ్" షూటింగ్ ఈ నెల 22వ తేదీనుండి తిరిగి ప్రారంభమవుతుంది. గురుదత్ స్థానంలో సుజాన్నపాత్ర ధరించడానికి ఆసిఫ్ యురోపియన్ నటుడు పెర్గి నాజరిఫ్‌ను నియమించుకున్నారు. మొదట కొత్తనటునితోరీటేక్ తీస్తారు

ఎజారిలో కాశ్మీర్ పైనపెట్టి షూటింగ్ జరుగుతుంది. తైలాగాదిమ్మి నటిస్తున్నది సౌహాద్ అలీ సంగీత దర్శకత్వం వహించే ఈ చిత్రంలో లలితా పవార్, జాలర్ హుసేన్, ప్రాణ్ ఆగా, జయంత్, అచలాకూడా నటిస్తున్నారు.

గురుదత్ పెక్కు ముఖ్య ఘట్టాలలో నటించినతర్వాత మరణించినందున ఆసిఫ్ చాలా భాగాలు పునర్నిర్మించవలసి ఉంటుంది.

* * *

తెలుగు,తమిళభాషలలో "వీరాభిమన్య"

తెలుగు,తమిళ భాషల రెంటిలోనూ రాజలక్ష్మి పిక్చర్స్ వారు "వీరాభిమన్య" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దాదాపుపదిరీళ్ళు పూర్తిఅయినది. కళాదుకులకృష్ణారావు బ్రహ్మాండమైన సెట్టింగులుసమకూర్చారు. "కలా, నిజమా,అనే ప్రేక్షకులు సందిగ్ధంలో పడేట్టుగా కెమరామన్ రవికాంత్ కొన్ని "ట్రిక్కులు" చేశారు.

కురుక్షేత్ర సంగ్రామాన్నికళ్ళకు కట్టినట్టుగా చిత్రించడానికి త్వరలో పత్రికాన్ని సిద్ధంచేస్తారు.

తెలుగుచిత్ర నటీనటవర్గం: ఎన్. టి. రామారావు, శాంతారావు, ఎస్. వరలక్ష్మి,మాలతి వి వరలక్ష్మి, రాజనాల, నల్లూరి వెంకటేశ్వరరావు పహిల్వాన్, పద్మనాభం, ముక్కామల, భావికొండలరావు, ధూళిపాళ, సుజాత, దండమూడి రాజగోపాలరావు, కె. వి. యస్. శర్మ, వేమూరి రామయ్య.

అభిమన్యుడుగా శోభన్‌బాబు, ఉత్తరగా కాంచన నటిస్తున్నారు.

దర్శకత్వం: వి. మధుసూదనరావు, సంగీతం: కె. వి. మహదేవన్, స్టే బ్యాక్ సౌట: ఘంటసాల. పి. సుశీల, ఎస్. వరలక్ష్మి సూదవపెద్ది సంభాషణలు: సీనియర్ సముద్రాల; పాటలు; ఆరుద్ర, ఆత్రేయ. దాశరథి, సీనియర్ సముద్రాల;నృత్యం: పసుమర్త